# వాస్తవం డెయిలీ.కామ్

సోమవారం 31.08.2026

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## వైసీపీలో జగన్ ఒక్కరే నేత.. మేమంతా కార్యకర్తలం : సజ్జల రామకృష్ణారెడ్డి



**అమరావతి, ఆగస్టు 30:** విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందిం చారు. విజయసాయి సొంత కారణాలతోనే వైసీపీని వీడారని, ఆయన పార్టీని ఎందుకు విడిచిపెట్టారో ఎవరికీ తెలియదని అన్నారు. తాను వ్యక్తిగత కారణాలతో పార్టీ నుంచి బయటకు వెళ్తున్నట్లు విజయసాయే చెప్పారని గుర్తుచేశారు. పార్టీని వీడిన వారి గురించి వైఎస్ జగన్ ఎప్పుడూ నెగిటివ్‌గా మాట్లాడలేదని స్పష్టం చేశారు.జగన్‌పై, వైసీపీపై విమర్శలు చే యడానికి ప్రస్తుతం పాత్రలు మాత్రమే మారుతున్నాయని.. జగన్ నాయక త్వాన్ని టార్గెట్ చేసి దాడి చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. 40 ఏళ్లుగా జగన్ వెంట ఉన్న వ్యక్తిగా విజయ సాయి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వైసీపీ అంటే ఒక కోటరీ అనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

# రేవంత్‌కు రాధాకృష్ణ షాక్?



- అందర్నీ కలుపుకొని రేవంత్ వెళ్లడం లేదు
- తమతో చర్చించడం లేదని మంత్రుల అసంతృప్తి
- తమను పట్టించుకొనే నాథుడే లేడని వాపోతున్న ఎమ్మెల్యేలు
- ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతున్నప్పటికీ రేవంత్‌రెడ్డికి పార్టీలో సొంత వర్గమంటూ లేదు
- కష్టమైనా సుఖమైనా ఆయనతో కలసి నడిచేవాళ్లు ఎంత మంది ?
- కాంగ్రెస్ వంటి పార్టీలో ముఖ్యమంత్రికి సొంత వర్గం ఉండా ల్సిందే!
- బలమైన మద్దతుదారులు లేని ముఖ్యమంత్రులు కాంగ్రెస్ పార్టీలో నిలదొక్కు కోవడం కష్టం
- రేవంత్‌రెడ్డి తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడంపై దృష్టి పెట్టలేదు
- ఆయన ఆధారపడుతున్నవాళ్లు కూడా అవకాశం కోసం ఎదురుచేస్తున్నవాళ్లే కానీ నమ్మకమైనవాళ్లు కారు

- రేవంత్‌కు వ్యతిరేకంగా ధిక్కార స్వరాలు
- వచ్చే ఏడాది అనూహ్య పరిణామాలు
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతుందా? అన్న సందేహం
- ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా అన్ని వైపుల నుంచీ పావులు
- అధికారం ఇంకా రెండేళ్లకు పైగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు పక్క చూపులు
- మహ బూబ్‌నగర్ జిల్లాకు చెందిన కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడానికి ఏర్పాట్లు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక కీలక నేత బీజేపీతో మంతనాలు



## ▪ మేలు చేయబోయి ఉన్నదంతా కక్కేసిన వేమూరి




వివరాలు... 2లో..



ఎట్టకేలకు ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ నిజాన్ని అంగీకరించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బలవంతుడేమీ కాదని ఒప్పుకున్నారు. వేమూరి రాధాకృష్ణ ఈవారం వీకెండ్ కామెంట్‌లో రేవంత్ రెడ్డి గురించి అనేక విషయాలను ప్రస్తావించారు.

**ఇప్పుడు రేవంత్‌ని కుర్చీ దించడానికి ఎవరో కుట్ర చేస్తున్నారంటూ నీతి వాఖ్యాలు రాయడం విడ్డూరం.ఎందుకంటే అన్ని అవకాశాలు ఇచ్చి ముఖ్య మంత్రిని చేస్తే అందరినీ కలుపుని జనరంజక పాలన చేయాల్సిందిపోయి ఒంటెద్దు పోకడలతో వ్యతిరేకతను కొనితెచ్చుకుంటే ముఖ్యమంత్రి పదవి మార్పు అనివార్యమే. ఇందులో వింతేమీ లేదు. ఇది కుట్ర ఎట్లయితది. కుట్రకి,అసమ్మతికి తేడా తెలియ కుండా అక్షరాలను జనం మీద రుద్దితే ఎలా? ఇప్పుడు రేవంత్ విషయంలో జరుగతున్నది కుట్ర కాదు..అది అసమ్మతి. రేవంత్ రెడ్డికి శత్రువులు ఎవరైనా ఉన్నారంటే అది భజన మీడియానే.నిత్యం భజన చేస్తూ ఉన్న విషయాన్ని మభ్యపెడుతూ కళ్లకు గంతలు కడుతూ నిలువునా ముంచుతున్న మీడియాల తోనే రేవంత్ కుర్చీకి ఎసరు వస్తోంది.ఇది ఇలా ఉంటే వేమూరి ఈ వారం తను రాసిన వీకెండ్ కామెంట్‌లో రేవంత్ మీద సానుభూతి చూపెట్టే క్రమంలో రేవంత్ బలం ఇంతేనా అని ఉన్న విషయం అంతా కక్కేశారు.**

## మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలి

**యువతకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ**



**ఢిల్లీ:** క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవితను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టే స్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరిం చారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎలాంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కా కుండా దూరంగా ఉండేలా మానసిక, శారీ రక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగా హన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు.ఆదివారం మన్ కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఈ మేరకు యువతకు ది శానిర్దేశం చేశారు. 'మాదకద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దే శం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యా ల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవిం చాలన్నారు. సమాజ మద్దతు, యోగ, ధ్యా నం, దృఢ చిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తు పదార్థాలకు దూరం కావచ్చన్నా రు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు.వీధి వ్యాపారుల కోసం తీసుకు వచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగ పడుతోందని మోదీ పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు 46 శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ..ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు.

## తెలంగాణలో గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

**మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్, ఆగస్టు 30:** తెలంగాణలో గోదావరి పుష్కరాలను ఈసారి ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని మంత్రి కొం డా సురేఖ తెలిపారు. గోదావరి పుష్కరాలు అంటే ఇప్పటివరకు రాజమండ్రి మాత్రమే గు ర్తొచ్చేదని, ఇకపై తెలంగాణలోనూ పుష్కరాలను గ్రాండ్‌గా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పుష్కరాల నిర్వ హణ కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని వెల్లడించారు. ఈ ఏర్పాట్లలో భాగంగా పుష్కరాల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయాన్ని ప్రజాభవన్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి ఆదేశాలకు అనుగుణంగా పుష్క రాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు.గోదావరి నది వెంట బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆల యాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని కొండా సురేఖ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మె రుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లోని దేవాలయా లను అభివృద్ధి చేసేలా పనులు చేపడు తున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని ప్రాంతా ల్లో పుష్కరాల పనులు ప్రారంభ మయ్యాయని, మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. తెలంగాణలో గోదావరి పుష్కరాలను భక్తులకు గుర్తుండి పోయేలా భారీస్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## భిన్నత్వంలో ఏకత్వం ఇండియా డీఎన్‌ఏలోనే ఉంది

**ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్**



**ఢిల్లీ :** భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత్, అమెరికాల డీఎన్‌ఏలో ఉందని ఆర్ ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అమెరికా గురించి చెప్పేటప్పుడు సాధారణంగా బహుళత్వం గురించి మాట్లాడతారని మోహన్ భాగవత్ తెలిపారు. అయితే, భారత్ విషయంలో మాత్రం భిన్నత్వంలో ఏకత్వం గురించి చెబుతారని అన్నారు. ఈ ఏకత్వం, భిన్నత్వాలు రెండు దేశాల డీఎన్‌ఏలోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో యూని వర్సల్ వన్‌నెస్ సెలబ్రేషన్ పేరిట జరిగిన సభలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ఈ వ్యాఖ్య లు చేశారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసింది.దేశాలంటే కేవలం భౌగోళిక ప్రదేశాలు మాత్రమే కాదని మోహన్ భాగవత్ ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. ప్రతి దేశానికి ఒక గమ్యం ఉందని స్వామి వివేకానంద చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. భిన్న త్వంలో ఏకత్వాన్ని భారత్ చాటిచెబుతోందని అన్నారు. భిన్నత్వాన్ని ఆమోదిం చడమే కాకుండా, గౌరవించి ఒక వేడుకలా జరుపుకోవాలని కూడా సూచిం చారు.మనుషుల మధ్య ఎలాంటి వ్యత్యాసాలు ఉండవని ఆయన చెప్పారు. అన్ని ఆధ్యాత్మిక మార్గాల అంతిమ గమ్యం ఒకటేనని కూడా అన్నారు. భారత్‌లో ముస్లింలు ఎవరూ ఉండకూడదని భావించే వ్యక్తి హిందువు కాడని అన్నారు. కర్మ భూమి, జన్మభూమి పట్ల ఉన్న బాధ్యతలను నిర్వర్తించాలని ఎన్నారైలకు సూచించారు.

## సీజేపీకి రాజకీయ లక్ష్యాలు ఉండొచ్చు..

### రాజకీయాలకు అతీతంగా ఉంటేనే మేలు

**సోనమ్ వాంగ్‌చుక్**

**ఢిల్లీ :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి బహుశా రాజకీయ లక్ష్యాలు ఉండి ఉండవచ్చని ఉద్యమకారుడు, పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు.ఈ సందర్భంగా సీజేపీతోపాటు, గత నెలలో తాను చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సహా అనేక అంశా లపై మాట్లాడారు. అయితే, సీజేపీ రాజకీయా లకు అతీతంగా ఉంటేనే బాగుంటుందని సల హా ఇచ్చారు. "సీజేపీకి, దాని ఫౌండర్ అభి జీత్ దీప్కేకు రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు అనిపిస్తోంది. అయితే, ఈ విషయాన్ని వారేమీ నాకు చెప్పలేదు. ఇది నా అంచనా మాత్రమే. రాజకీయ లక్ష్యాలు ఉండటంలో తప్పులేదు. సీజేపీ రాజకీయంగా మారితే యువతకు అనేక అవకాశాలు వస్తాయనేది నిజం. కానీ, ఇలాంటి ఉద్యమాన్ని రాజకీయాలకు అతీతంగా, తటస్థంగా ఉంచితేనే మంచిది. ప్రజలు సీజేపీని నిష్పక్షపాతంగా నడిచే యువత, విద్యార్థుల ఉద్యమ శక్తిగా చూస్తున్నారు. తటస్థంగా ఉంటూ, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే సంస్థ అని భావిస్తున్నారు. ఇలా ఉంచితేనే అనేక లక్ష్యాలు సాధించవచ్చు. రాజకీయ శక్తిగా కంటే ఉద్యమ శక్తిగా ఉంచడమే మం చిది. అయితే, సమాజం నుంచి ఏమీ ఆశిం చకపోవడానికి సీజేపీ నేతలేమీ సన్యాసులు కాదు. నేను విశ్లేషించినంత వరకు వాళ్లు రాజకీయ శక్తిగా మారుతారు" అని వ్యాఖ్యానించారు. అభిజీత్ దీప్కే గతంలో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉన్న విషయంపై తనకు అవగా హన లేదన్నారు. ఇక, తాను ఆమరణ దీక్ష చేస్తున్న సమయంలో దీక్ష విరమింపజేసే అంశంలో రాహుల్ గాంధీని సంప్రదించామని, కానీ, ఈ విషయంలో ఆయన నుంచి సరైన స్పందన రాలేదన్నారు.



సోమవారం
31.08.2026
కె.ఆర్ ఉన్నమాట ....KR UNNA MAATA...

# రేవంత్‌కు వేమూరి షాక్?

## మేలు చేయబోయి
## అంతా కక్కేసిన ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ



**ఎట్టకేలకు** ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ నిజాన్ని అంగీకరించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బలవంతుడేమీ కాదని ఒప్పుకున్నారు.వేమూరి రాధాకృష్ణ ఈవారం వీకెండ్ కామెంట్‌లో రేవంత్ రెడ్డి గురించి అనేక విషయాలను ప్రస్తావించారు. ఆయన రాసిన కామెంట్ ఇలా ఉంది..

**'కాంగ్రెస్ పార్టీలో** మాత్రం పరిస్థితులు నానాటికీ గందరగోళంగా మారుతున్నాయి. సాధారణ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ధిక్కార స్వరాలు పెరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు కలిసి వచ్చే విధంగా ఉన్నాయి. అందుకే ఆ పార్టీ కూడా ముఖ్యమంత్రిని విమర్శించే వారిని ప్రోత్సహిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చినట్టే అని భావిస్తున్న బీఆర్ఎస్‌కు తమ జుట్టు అందివ్వడమా? లేదా? అన్నది కాంగ్రెస్ నాయకులు తేల్చుకోవాలి. గత కొద్ది రోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలను నిశితంగా గమనిస్తే తెలంగాణ రాజకీయాల్లో వచ్చే ఏడాది అనూహ్య పరిణామాలు సంభవించే అవకాశం కనిపిస్తోంది. బలమైన నాయకుడి కోసం బీజేపీ అగ్రనాయకత్వం అన్వేషణ జరుపుతూ ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బలహీనపర్చడానికి కాంగ్రెస్ పార్టీలోని ఆయన వ్యతిరేకులు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. పరిస్థితులను గమనిస్తుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతుందా? అన్న సందేహం కలుగుతోంది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా అన్ని వైపుల నుంచీ పావులు కదులుతున్నాయి. రేవంత్‌రెడ్డి అధికారం కోల్పోవాలన్న బలమైన కాంక్ష బీఆర్ఎస్‌ది కనుక అందుకోసం ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తులను సహజంగానే ఎగదోస్తోంది.ఇందులో ఆశ్చర్యపోవాల్సింది లేదుగానీ, అధికారం ఇంకా రెండేళ్లకు పైగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. "మా పార్టీలో ఏదో జరగబోతోంది. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు బీజేపీ, బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు" అని కాంగ్రెస్‌కు చెందిన ఒక ముఖ్యనేత చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు కూడా చెబుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక కీలక నేత బీజేపీతో మంతనాలు జరుపుతున్నారని, ఆయన ఢిల్లీలో బీజేపీ అగ్రనేతను రహస్యంగా కలిశారని కూడా చెబుతున్నారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల వ్యవధి ఉండగానే అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేలు ఇప్పటి నుంచే పక్క చూపులు ఎందుకు చూస్తున్నారన్నది అర్థంకాని విషయం. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు ఎన్నికలకు కొద్దిగా ముందు అధికార పార్టీ నాయకులు ఫిరాయించడం సహజం. కానీ ఇంకా రెండేళ్ల వ్యవధి ఉండగానే ఎవరి దారి వారు చూసుకోవాలని అనుకోవడమెందుకో అంతుపట్టడం లేదు. మొత్తంగా చూస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యతిరేకులందరూ సంఘటితం అవుతున్నారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఏదైనా కుట్ర జరుగుతోందా? అన్న సందేహం కూడా కలుగుతోంది. ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా బాధ్యత తీసుకోవలసి ఉంటుంది. ఆయన అందర్నీ కలుపుకొని వెళ్లడం లేదన్న అభిప్రాయం కాంగ్రెస్ నాయకుల్లో ఉంది. ముఖ్యమంత్రి తమను కూర్చోబెట్టుకొని ఏ విషయం కూడా చర్చించడం లేదని మంత్రులు చెబుతున్నారు. ప్రభుత్వంలో తమను పట్టించుకొనే నాథుడే లేడని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని అదుపుచేయగల స్థితిలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉందా? అంటే అనుమానమే!. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో రేవంత్‌రెడ్డిది ప్రధాన పాత్ర అని చెప్పడంలో సందేహం లేదు. అదే సమయంలో ప్రభుత్వం సజావుగా నడవడం కూడా ముఖ్యం. ఇందుకు రేవంత్‌రెడ్డి మాత్రమే బాధ్యత తీసుకోవాలి. తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతున్న విషయంగానీ, పార్టీలో తన వ్యతిరేకులు పక్కచూపులు చూస్తున్న విషయంగానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలుసో లేదో తెలియదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతున్నప్పటికీ రేవంత్‌రెడ్డికి పార్టీలో సొంత వర్గమంటూ కనిపించడం లేదు. కష్టమైనా సుఖమైనా ఆయనతో కలిసి నడిచేవాళ్లు ఎంతమంది ఉన్నారో తెలియదు. కాంగ్రెస్ వంటి పార్టీలో ముఖ్యమంత్రికి సొంత వర్గం ఉండాల్సిందే! బలమైన మద్దతుదారులు లేని ముఖ్యమంత్రులు కాంగ్రెస్ పార్టీలో నిలదొక్కుకోవడం కష్టం. కారణం తెలియదుగానీ, రేవంత్‌రెడ్డి తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడంపై దృష్టి పెట్టలేదు. ఆయన ఆధారపడుతున్నవాళ్లు కూడా అవకాశం కోసం ఎదురుచేస్తున్నవాళ్లే కానీ నమ్మకమైనవాళ్లు కారు. పార్టీ అధిష్ఠానానికి ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు చేసేవాళ్లు ఇటీవలి కాలంలో పెరిగిపోయారు. అదే సమయంలో రేవంత్‌రెడ్డి తరఫున వకల్తా పుచ్చుకొని పనిచేసేవాళ్లు పెద్దగా కనిపించడంలేదు. తన కేసును తానే వాదించుకోవాల్సిన పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ఉన్నారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ వంటి వారి విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కొండా సురేఖపై చర్య తీసుకోవడానికి పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింత బలహీన పడతారు. ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడే వారి సంఖ్య ఇంకా పెరుగుతుంది. అది అంతిమంగా ప్రభుత్వం బలహీనపడటానికి దారితీస్తుంది. ప్రభుత్వ వ్యవహారాలను సమన్వయం చేయగలిగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోడంపై కూడా రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టినట్లు లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మరింత పరిణతి ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. బలమైన నాయకుడిగా ఎదిగే ప్రయత్నం చేయకుండా ఇలా గడిపేద్దాం అని అనుకుంటే ఎవరు మాత్రం ఏం చేయగలరు? మొత్తంగా కాంగ్రెస్ పార్టీలో పరిస్థితులు గందరగోళంగా ఉన్నాయి. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఇటు ముఖ్యమంత్రి, అటు అధిష్ఠానం మేల్కొని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ఎన్నికలకు ముందే పరిస్థితి చేయి దాటిపోతుంది. తస్మాత్ జాగ్రత్త!

**...అంటూ** వేమూరి రాధాకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక జారీ చేశారు.అయితే రేవంత్ రెడ్డికి ఈ విషయం నేరుగా ఫోన్ చేసి చెప్పే అవకాశం వేమూరికి ఉంది.మరి అలా కాకుండా ఏకంగా జనం అందరికీ తెలిసేలా రేవంత్‌కు హెచ్చిరికలు జారీ చేయడం ఎందుకనే అనుమానం కల్గుతోంది.అయితే ఇప్పుడు వేమూరి చెప్పిన విషయం ఎన్నో సందర్భాల్లో కే.ఆర్ ఉన్నమాట శీర్షికలో చెప్పాం. రేవంత్ మీద స్వంత పార్టీ నేతల్లోనే కాదు..జనంలో కూడా తీవ్రమైన వ్యతిరేకత ఉందని పదేపదే చెబుతూనే వస్తున్నాం. సీఎం రేవంత్ మీద స్వంత క్యాబినెట్ లోనే సదభిప్రాయం లేదని,ఆయన పాలన మీద ఇంకా పట్టు సాధించలేదని దీంతో ఆయన కుర్చీకే ఎసరు వస్తోందని అనేక సార్లు ప్రస్తావించాం. అయితే ఇప్పుడు వేమూరి రాధాకృష్ణకు ఈ విషయం తెలిసొచ్చిందో లేక అన్నీ తెలిసినా మీడియా మాటున జనాలను మభ్యపెట్టి రేవంత్‌కి బాగా గాలి ఊది ఆయనని బలవంతుడిగా చూపెట్టవచ్చనే ధీమాలో ఉన్నారో తెలియదు.అందుకే ప్రతీ వారం అటు చంద్రబాబు,ఇటు రేవంత్‌లను ఆకాశానికెత్తుతూ కొత్తపలుకులు పలకడం చూస్తూవచ్చాం.మరి ఇప్పుడు హఠాత్తుగా వేమూరి రాధాకృష్ణలో మార్పు ఎందుకొచ్చిందంటే.. అందులో కూడా వక్ర జర్నలిజమే కన్పిస్తోంది. రేవంత్‌కు ఓ వర్గం అంటూ లేదని,ఆయనకి మద్దతు ఇచ్చే నేతలు,ఎమ్మెల్యేలు ఎంతమందో తెలియదని వేమూరి రేవంత్‌కు ఉన్న అసలు బలాన్ని అనుకోకుండా చెప్పేశారు.ఓ పక్క రేవంత్ వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెబుతూ మరోపక్క ఆయనకు నమ్మదగిన బలమైన మద్దతుదారుల వర్గం లేదంటూ వేమూరి రాధాకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ మీద ఏదో సానుభూతి చూపెట్టబోయి రేవంత్ బలహీనతను మొత్తం కక్కేశారు.సాటి మంత్రులను సమన్వయం చేసుకుని కలుపుకోని పోవడంలో రేవంత్ విఫలం చెందారని, ఎమ్మెల్యేల్లో కూడా రేవంత్ సర్కార్ మీద విశ్వాసం లేకుండా పోయిందని, ఎమ్మెల్యేలు అప్పుడే పక్కచూపులు చూస్తున్నారని వేమూరి ఒక్కసారిగా రేవంత్ రెడ్డిని ఆకాశం నుంచి నేలకి కొట్టడం గమనార్హం.ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అధికార పార్టీ ఎమ్మెల్యేలు పక్క పార్టీల వైపు చూస్తున్నారని ఇదే విషయం అర్థం కావడం లేదంటూ వేమూరి విస్మయం వ్యక్తం చేశారు.అయితే అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇంకా రెండేళ్ల అధికారం ఉండగా అప్పుడే పక్కపార్టీలవైపు చూస్తున్నారంటే దానికి కారణం వేమూరివారికి తెలియకపోవచ్చు..చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతారు..నాయకత్వం మీద విశ్వాసం లేనప్పుడే ఎమ్మెల్యేలు పక్కదారి పడతారని. తోటి మంత్రులతో సమన్వం లేదు..ఎమ్మెల్యేల్లో విశ్వాసం లేదు..మరి అలాంటప్పుడు దానికి బాధ్యత ఎవరిది? ఎవరిది నాయకత్వ అసమర్థత? అని అన్ని విషయాలు రాసే వేమూరికి తెలియకపోవడం విచిత్రం.కాంగ్రెస్ అధిష్టానం రేవంత్‌కి అనుకున్నదానికన్నా అవకాశం అధికమే ఇచ్చింది.అయితే అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మితిమీరిన అతి ఉత్సాహం.. అహంభావంతో దుందుడుకుగా వ్యవహరించి రేవంత్ క్రమక్రమంగా బలహీనపడుతూ వచ్చారు.కేవలం భజన మీడియాలను నమ్ముకుని వాటి సేవలో తరిస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలనే నీరుగారుస్తూ అధిష్టానాన్నే ధిక్కరించే తరహాలో అతి విశ్వాసంతో రేవంత్ అడుగులు వేయడం ఆయన కుర్చీకే ఎసరు తెచ్చింది. పరకాలలో ముఖ్యమంత్రే అసమ్మతికి ఆజ్యం పోసి బీసీ మహిళా మంత్రిని పార్టీనుంచి గెంటివేయాలని చూస్తే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపైన ఎలాంటి అభిప్రాయం ఏర్పడుతుందో తెలియకపోవడం అవివేకం. చిన్న విషయాన్ని పెద్దదిగా చేసి పార్టీ ప్రతిష్టను,ప్రభుత్వ పరువును పోగొట్టుకోవడంతో పాటు పార్టీలో,ప్రభుత్వంలో తన బలం ఏంటో రేవంత్ బయటపెట్టుకున్నారు.ఇప్పుడు రేవంత్‌కు ఉన్న బలం చూసిన వేమూరి అయ్యో రేవంత్‌కు బలం లేకుండా పోయిందని వాపోతున్నారు. స్వర్గీయ నందమూరి రామారావు పైన చెప్పులు వేయించి ఆయన పార్టీని, ప్రభుత్వాన్ని అక్రమంగా లాగేసుకున్నప్పుడు మెజార్టీ ఎమ్మెల్యేలు రామారావు వైపే ఉంటే కొన్ని క్షుద్ర మీడియాలు రామారావుకు ఎమ్మెల్యేల బలం లేదంటూ కథనాలు రాసి ఆయనని కుర్చీ మీద నుంచి తోసేసిన నీచ చరిత్ర తెల్సిందే.లేని బలం ఉన్నట్లుగా ఉన్న బలం లేనట్లుగా చూపెట్టడంలో ఆరితేరిన విషపు మీడియాల అధిపతులు లేని రేవంత్ బలం ఉన్నట్లుగా చూపెట్టడంలో మర్మం ఏంటో

**అసలు కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి కావడానికి రేవంత్‌కు ఉన్న అర్హత ఏంటి? ఆయనకు బాగా విషయ పరిజ్ఞానం ఉందనా? లేక ఆయన పుట్టు కాంగ్రెస్ వాదనా? లేక ఆయన తెలంగాణ కోసం గట్టిగా కొట్లాడిన వ్యక్తనా? ఇలా అనేక ప్రశ్నలు వస్తాయి.**

అందరికీ తెల్సిందే.కేవలం తమ పబ్బం గడుపుకోవడానికి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపెడుతూ అహో..ఒహో అంటూ భజన చేస్తూ కొంపమునిగేదాక వాస్తవ పరిస్థితులను తెలియకుండా చేయడం కొన్ని మీడియాలకు వెన్నతో పెట్టిన విద్యే.రేవంత్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టిన మొదటి రోజు నుంచే వైఫల్యాలను ఎండగడుతూ ఉండి ఉంటే నేడు ఇంతలా జనంలో వ్యతిరేకత వచ్చి ఉండేది కాదు కదా? మంత్రులతో సఖ్యతగా ఉండటం లేదని ఇది మంచి పరిణామం కాదని మొదటి రోజునుంచే మీడియాలో వార్తలు వచ్చి ఉండి ఉంటే నేడు ఈ పరిస్థితికి రేవంత్ వచ్చి ఉండే వారు కదా? అలా కాకుండా సాటి మంత్రుల మీదనే వ్యతిరేక కథనాలు రాయించి వారిని బెదిరించే యత్నం చేసి మంత్రలకు సీఎం మీద నమ్మకం పోవడానికి కారణమయింది ఎవరో,అలాంటి సలహా ఇచ్చింది ఏ మీడియా అధిపతో తెల్సిందే. పరకాలలో అనవసర ప్రసంగం చేసి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించిన సీఎం రేవంత్ వ్యవహారాన్ని ఎండగట్టకుండా ఎవరో మంత్రి కుమార్తె సీఎంని విమర్శిందంటూ అందుకు బీసీ మహిళా మంత్రిని పార్టీ నుంచి,ప్రభుత్వం నుంచి గెంటివేయాలంటూ వేమూరి ఇంకా రేవంత్‌కు సలహాలు ఇస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌ని కుర్చీ మీద నుంచి దించేయడానికి కుట్ర జరుగుతోందంటూ ఈ కుట్రలో కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ పార్టీ ఎగదోస్తోందంటూ వేమూరి తేల్చిపారేశారు. అయ్యా వేమూరి వారు రేవంత్‌ని కుర్చీ మీద నుంచి దించేయాడానికి ఎవరో కుట్ర చేయాల్సిన పనిలేదు..ఆయన తన కుర్చీని తనే కూల్చుకుంటున్నారు. మీలాంటి వారి సలహాలు,సంప్రదింపులు విని ఆయన తన రాజకీయ సమాధిని తనే కట్టుకుంటున్నారు. మీలాంటి వారి ముందు ఓ సీఎం హోదాలో ఉండి కూడా మోకరిల్లినప్పుడే రేవంత్ పతనానికి అడుగులు పడ్డాయి. అవసరం ఉన్నా లేకున్నా సందర్భం ఉన్నా లేకున్నా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం,బీజేపీ నేతలతో అంటకాగినప్పుడే ఆయన అసలు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలకు దూరమయ్యారు. కాంగ్రెస్ అంటే కాంగ్రెస్సే.దాని సిద్ధాంతాలు, విధానాలు దానికి ఉంటాయి.అలాంటి పార్టీలో సీఎంగా ఉండి ఆ పార్టీ నేతలు,క్యాడర్‌లో విశ్వాసం కోల్పోయే చర్యలకు పాల్పడినప్పుడే ఆయన కుర్చీకి ఎసరు వచ్చిందని గమనించాలి. రేవంత్‌కి ఎవరికీ దక్కని అవకాశం చిక్కింది. సీనియర్లను కాదని అధిష్టానం రేవంత్‌కి ముఖ్యమంత్రిగా మంచి అవకాశమే ఇచ్చింది.ఇలా చిక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా దుందుడుకు రాజకీయాలతో మొదటికే ఎసరు తెచ్చుకుంటే దానికి తప్పు రేవంత్‌దే .మరి ఆ విషయాన్ని రాయకుండా రేవంత్‌ని కుర్చీ నుంచి దించేయడానికి కుట్ర జరగుతోందంటూ వాపోవడం ఏం జర్నలిజమో రాధాకృష్ణకే తెలియాలి. కుట్ర అంటే నాడు స్వర్గీయ ఎన్టీ రామారావును కుర్చీ మీద నుంచి దించేయడం. చంద్రబాబు, నాదేండ్ల భాస్కర్‌రావులు రెండు సార్లు ఎన్టీ రామారావుని గద్దె నుంచి దించేశారు.ఇందులో నాదేండ్ల భాస్కర్‌రావు చేసిన చర్యను మాత్రం కొన్ని మీడియాలు వెన్నుపోటు, కుట్ర అని ప్రాస్తావిస్తుంటారు. అదే చంద్రబాబు చేసిన దాన్ని ప్రజాస్వామ్య పునరుద్ధరణగా అభివర్ణిస్తూ నీచమైన పాత్రికేయాన్ని జనం మీద రద్దుతుంటారు.ఇప్పుడు రేవంత్‌ని కుర్చీ దించడానికి ఎవరో కుట్ర చేస్తున్నారంటూ నీతి వాఖ్యాలు రాయడం విడ్డూరం.ఎందుకంటే అన్ని అవకాశాలు ఇచ్చి ముఖ్యమంత్రిని చేస్తే అందరినీ కలుపుని జనరంజక పాలన చేయాల్సిందిపోయి ఒంటెద్దు పోకడలతో వ్యతిరేకతను కొనితెచ్చుకుంటే ముఖ్యమంత్రి పదవి మార్పు అనివార్యమే. ఇందులో వింతేమీ లేదు. ఇది కుట్ర ఎట్లయితది.కుట్రకి,అసమ్మతికి తేడా తెలియకుండా అక్షరాలను జనం మీద రుద్దితే ఎలా? ఇప్పుడు రేవంత్ విషయంలో జరుగతున్నది కుట్ర కాదు..అది అసమ్మతి. రేవంత్ రెడ్డికి శత్రువులు ఎవరైనా ఉన్నారంటే అది భజన మీడియానే.నిత్యం భజన చేస్తూ ఉన్న విషయాన్ని మభ్యపెడుతూ కళ్లకు గంతలు కడుతూ నిలువునా ముంచుతున్న మీడియాలతోనే రేవంత్ కుర్చీకి ఎసరు వస్తోంది.ఇది ఇలా ఉంటే వేమూరి ఈ వారం తను రాసిన వీకెండ్ కామెంట్‌లో రేవంత్ మీద సానుభూతి చూపెట్టే క్రమంలో రేవంత్ బలం ఇంతేనా అని ఉన్న విషయం అంతా కక్కేశారు.అసలు పరిస్థితులు ఇలానే ఉంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతే అని కూడా పరోక్షంగా రాశారు.అయితే ఇలా రాయడం వెనక నిజాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలనా? లేక రేవంత్‌ని సీఎం కుర్చీ మీద నుంచి దించేయరాదని అధిష్టానానికి హెచ్చరిక జారీ చేయడానికా? అనే పరమార్థం వేమూరికే తెలియాలి. అయితే ఏదైనా సలహాలు ఇవ్వాలంటే తెలంగాణ,ఏపీ సీఎంలకు నేరుగా ఫోన్‌చేసి చెప్పే చనువు వేమూరికి ఉంది.మరి అలాంటప్పుడు తన మీడియాలో కథనం రాసి రేవంత్ బలం,బలహీనతలను అందరికీ తెలిసేలా చేయడం యాదృచ్ఛికంగా జరిగిందా? లేక రేవంత్ మీద సానుభూతి జనంలో రావాలని చేసిన ప్రయత్నామా? అని కొందరు అనుమానిస్తున్నారు.అదేవిధంగా వేమూరితో చనువుగా ఉండే సీఎం రేవంత్ ఏదైనా అంతర్గత విషయాలను పంచుకున్నారా? అదే విషయాన్ని వేమూరి వీకెండ్‌లో చెప్పారా? అని అనువానం కూడా వస్తోంది.అయితే ఒక్కటి మాత్రం నిజం..మంత్రి కొండా సురేఖ విషయంలో చర్యలు తీసుకోవాలని అలా తీసుకోకుండా వదిలేస్తే కాంగ్రెస్‌లో అసమ్మతి పెరుగుతుందని వేమూరి పదేపదే చెబుతున్నారంటే అధిష్టానం కొండా సురేఖ మీద చర్యలకు సుముఖంగా లేదన్నట్లుగా అర్థం చేసుకోవాలి.ఇక మరో విషయం ప్రత్యేక తెలంగాణోద్యమానికి ఆంధ్రజ్యోతి మాత్రమే మద్దతుగా నిలిచిందని వేమూరి చెప్పుకోవడం సిగ్గుమాలిన వ్యవహారమే. ఎందుకంటే తెలంగాణ యాస,భాష,ప్రజాప్రతినిధులను అవమానించిన చరిత్ర వేమూరిది. తెలంగాణ కోసం ఎన్నో చిన్న పత్రికలు త్యాగం చేశాయి.ప్రత్యేక తెలంగాణోద్యమంలో కదంతొక్కాయి.అలాంటి మీడియాల మూలంగానే తెలంగాణ వాదం బలంగా ప్రజల్లో నిలిచింది.అంతే తప్ప ఆంధ్రజ్యోతి వంటి మీడియాలతో కాదన్నది వేమూరి గుర్తెరగాలి. అప్పటికీ,ఇప్పటికీ తెలంగాణ మీద విషం కక్కుతున్నది ఏ మీడియానో జనం అందరికి తెలుసు.రేవంత్ మీద అభిమానం ఉంటే తప్పులేదు.కానీ ఆయన కుర్చీని కాపాడటానికి కుట్రలు,కుతంత్రాలు అంటూ ఇంకా రేవంత్ వైఫల్యాలను దాచేస్తే అది రేవంత్‌కి మేలు చేసే చర్యనే కాదు.నేడు వేమూరి రాసిన ముచ్చట మొదట్లోనే రాసి ఉంటే పార్టీలో, మంత్రుల్లో రేవంత్ పట్టు సాధించి ఉండే వారు.అలాకాకుండా రేవంత్ రెక్కల కష్టంతో కాంగ్రెస్‌కు అధికారం...అదిగో రేవంత్..ఇదిగో అనుముల అంటూ దప్పుకొడుతూ ఇప్పుడు అయ్యో...రేవంత్‌కి బలమే లేదంటూ వాపోవడం నిండా ఆయనని ముంచే చర్యనే. ఎందుకంటే రేవంత్ బలం ఇంతే అంటూ..కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు అంతే అంటూ వీకెండ్‌లో కామెంట్ చేసి ప్రతిపక్షాలకు వేమూరి ఆయుధం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌కి ఏదో చేయబోయి.. ఇంకేదో చేశారంటూ పార్టీలో చర్చ నడుస్తోంది. గత వారం వేమూరి రాసిన కథనంలో రేవంత్‌కు ప్రత్యామ్నాయం లేదని అన్నారు.ఇలాంటి రాతలతోనే రేవంత్‌కు సీనియర్ల నుంచి వ్యతిరేకత కొని తెచ్చారు. అసలు కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి కావడానికి రేవంత్‌కు ఉన్న అర్హత ఏంటి? ఆయనకు బాగా విషయ పరిజ్ఞానం ఉందనా? లేక ఆయన పుట్టు కాంగ్రెస్ వాదనా? లేక ఆయన తెలంగాణ కోసం గట్టిగా కొట్లాడిన వ్యక్తనా? ఇలా అనేక ప్రశ్నలు వస్తాయి.అయితే నాటి బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఉన్న వ్యతిరేకతను సక్రమంగా అందిపుచ్చుకుని పార్టీని గెలుపు తీరాలకు చేర్చాలంటే ఆర్థిక వనరులు సమకూర్చగలిగే నేతవైపు అధిష్టానం మొగ్గు చూపింది.ఇందుకు రేవంత్ తరపున కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎవరు ఒప్పించారు..ఏ వర్గం లాబీయింగ్ చేసింది? ఎందుకు రేవంత్‌ని తమ ప్రయోజన పరిరక్షకుడిగా ఓ వర్గం బలంగా సమర్థిస్తోంది? కాంగ్రెస్ పార్టీని కాకుండా కేవలం సీఎంగా రేవంత్‌కి మాత్రమే ఓ వర్గం మీడియా ఎందుకు కాపుకాస్తోంది? అనే అనేక విషయాలను అధ్యయనం చేస్తే రేవంత్ బలం ఏంటో? తేలిపోతుంది. కేవలం జాతీయ పార్టీకి సీఎంగా ఉన్న నేత ఓ వర్గం పరిరక్షకుడిగా మాత్రమే కుదించుకపోవడం అనేది రేవంత్ చేసుకున్న స్వయంకృతాపరాధం మాత్రమే.ఇందులో కుట్ర లేదు.. కుతంత్రం లేదు.పార్టీలో,ప్రభుత్వంలో పట్టు లేకపోతే వచ్చేది అసమ్మతే. అసమ్మతికి, కుట్రకు తేడా తెలియకుండా నెపం వేరేవారి మీద నెట్టడం ఇంకా నమ్మినవారిని మభ్యపెట్టడమే అవుతుంది.ఇప్పుడు రేవంత్ మీద పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నది అసమ్మతి.. అదే సమ యంలో ప్రజల్లో ఉన్నది వ్యతిరేకత.అటు అసమ్మతి ఇటు వ్యతిరేకత ఏర్పడానికి కేవలం రేవంత్ రెడ్డి స్వీయ తప్పిదాలే కారణం.ఈ విషయం తన వీకెండ్ కామెంట్‌లోనో లేక కొత్త పలుకులోనే ఆంధ్రజ్యోతి సంస్థల అధి పతి వేమూరి రాధాకృష్ణ నేరుగా ప్రస్తావించి ఉంటే బాగుండేది.అలా కాకుండా తప్పులు ఒకరు చేస్తే నిందలు మరొకరు మీద వేయడం ఆడలేక ఇంకేదో బాగా లేదన్నట్లుగా ఉంటుంది.

................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

# రైతుల భూములను రైతులకే తిరిగి ఇవ్వాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలి బీజేపీ డిమాండ్**



వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో రైతుల నుండి భూములను తీసుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపి వేసి భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల శాఖ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ డిమాండ్ చేశారు. 1970లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో మర్రిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 748లో ఉన్న సుమారు 200 ఎకరాల భూమిని పేద మధ్యతరగతి కుటుంబాలకు సాగు చేసుకునేందుకు కేటాయించారు. అప్పటి నుండి ఆయా కుటుంబాలు తరతరాలుగా ఆ భూములను సాగు చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అయితే గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాల డైరీ ఏర్పాటు పేరుతో రైతుల నుండి ఈ భూములను తీసుకునే ప్రయత్నం జరిగినప్పుడు రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ సమయంలో రైతులకు మద్దతుగా నిలిచి పోరాటంలో పాల్గొన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అదే రైతుల భూములను తిరిగి తీసుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని పరమేష్ విమర్శించారు. తరతరాలుగా ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్న పేద మధ్యతరగతి రైతుల పొట్టకొట్టే విధంగా వ్యవహరించడం సరికాదని, రైతుల భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే రైతులతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా విని న్యాయం చేయాలని పరమేష్ డిమాండ్ చేస్తోంది. రైతులకు న్యాయం జరగని పక్షంలో రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని, ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని పరమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి, సాగర్ల నరేష్, మారం రాజేందర్, లింగంపల్లి రాజు, సీనియర్ నాయకులు చిట్టిపెల్లి రవి కిషోర్,ఆకుల బాబు,గోపు రమేష్,సామెజు గౌతమ్,తదితరులు,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బావుసాయిపేటలో ఓంకార్ నాన్‌వెజ్ కర్రీ పాయింట్ ప్రారంభం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఓంకార్ నాన్‌వెజ్ కర్రీ పాయింట్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్రీ పాయింట్ నిర్వాహకుడు జంగం సంజీవ్ ను షేక్ ఫిరోజ్ పాషా అభినందించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ సొంత వ్యాపారాలు ప్రారంభించి, స్వయం ఉపాధి సాధిస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. యువత కష్టపడి ముందుకు సాగుతూ మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. స్థానికంగా వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా గ్రామంలో ఆర్థిక లావాదేవీలు పెరిగి, మరింత మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దేవయ్య, నాయకులు బైరగోని నందు గౌడ్, ఎక్కలదేవి శ్రీనివాస్, జంగం దయాకర్ ప్రభాకర్ పద్మారావు సునిల్, తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 22-ఎ ను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి



వాస్తవం : చిగురుమామిడి

ప్రజల భూముల జోలికొస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ అన్నారు. మహాధర్నాకు చిగురుమామిడి మండలం నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.22–ఎను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు పోలోజు సంతోష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ప్రభారీ ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ ఆగస్టు 31 సోమవారం రోజున జరిగే బిజెపి ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు,మెదక్,నిజామాబాద్ ఎంపీలు మాదవనేని రఘునందన్ రావు,ధర్మపురి అరవింద్ లు కూడా పాల్గొంటారన్నారు. సోమవారం ఉదయం 10:గం"నుండి మధ్యాహ్నం 2: గంటల వరకు ధర్నా కొనసాగుతుందని,ప్రజల భూములపై ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బిజెపి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రైతులు,సామాన్య ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సంపాదించుకున్న భూములపై అనిశ్చితి నెలకొల్పే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రజల్లో ఆందోళన కలిగించే జీవోలను తీసుకురావడం దురదృష్టకరమని విమర్శించారు. జీఓ 22-ఎ విషయంలో ప్రభుత్వం తప్పు జరిగిందని సాక్షాత్తు రెవెన్యూశాఖ మంత్రి చెప్పినా కూడా ప్రభుత్వ మొండివైఖరి వీడి ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడే పార్టీ అన్నారు. ప్రజల భూములు హక్కులు ఆస్తుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా బిజెపి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. జీఓ 22-ఎను రద్దు చేసే వరకు బిజెపి పోరాటం ఆగదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే బిజెపి మహాధర్నాకు చిగురుమామిడి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుణుకుల మధుసూదన్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు అచ్చ రవీందర్,బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కంది శంకర్,బిజెపి మండల కార్యదర్శి నడిగోట్ల కిరణ్,బిజెపి మండల కార్యవర్గ సభ్యుడు మామిడి రమేష్ తదితరులు ఉన్నారు.

# కుచారంలో 327వ వారపు స్వచ్ఛ భారత్ కార్యక్రమం





వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని కూచారాం గ్రామంలో నేచర్ ఐకాన్ ఆధ్వర్యంలో 327వ వారపు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని మహిళా భవన్ పరిసరాల్లో నేచర్ ఐకాన్ సభ్యులు,స్థానికులు,గ్రామస్తులు కలిసి చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రత,ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ బాధ్యతగా భావించాలని టీమ్ నేచర్ ఐకాన్ సభ్యులు పిలుపునిచ్చారు. "స్వచ్ఛమైన గ్రామం––ఆరోగ్యకరమైన సమాజం"లక్ష్యంగా తమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ నేచర్ ఐకాన్ సభ్యులు,స్థానికులు,యువకులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



వాస్తవం : రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా పరిధిలో అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఈ మేరకు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఐసిడిఎస్(ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్) ప్రాజెక్టు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ మండల పరిధి పాత శివరాంపల్లి, హైదర్గూడా, భూపాల్ నగర్ గండిపేట మండలంలో హైదర్ షాకోట్, బండ్లగూడ పిఎన్టి కాలనీల పరిధిలో 5 అంగన్వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన ఖాళీల వివరాలు అర్హత నియమ నిబంధనల కొరకు అభ్యర్థులు డబ్ల్యూడిసి డబ్ల్యూ.టిజి.ఎన్ఐసి.ఐఎన్ వెబ్సైట్‌ను సందర్శించవచ్చు. దరఖాస్తులు కూడా ఇదే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారానే సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుల ప్రారంభ తేదీ 31 ఆగస్టు 2026 నుండి సెప్టెంబర్ 10 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేయవచ్చు అని ప్రకటనలో తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణాకు చెక్ ఇద్దరి అరెస్ట్

### 430 గ్రాముల గంజాయి స్వాధీనం
### హైదరాబాద్‌కు తరలిస్తుండగా
### జగదేవ్‌పూర్ పోలీసుల పట్టివేత

వాస్తవం : జగదేవ్‌పూర్

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై జగదేవ్‌పూర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు.. గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 430 గ్రాముల గంజాయి, గిక్సర్ ద్విచక్ర వాహనం, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.జగదేవ్‌పూర్ ఎస్ఐ జె. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గజ్వేల్ రోడ్డులోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద నిఘా చేపట్టారు. ఈ క్రమంలో గిక్సర్ బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరిని గుర్తించారు. పోలీసులను గమనించిన వారు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో వారు తిమునిగడపకు చెందిన దేవుని ఏకొజ్జ నవీన్‌కుమార్ (25), జగదేవ్‌పూర్‌కు చెందిన చీలసాగర్ పవన్‌కళ్యాణ్ (26)లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద ఉన్న టీఎస్-06-ఖీఖీ-3588 నంబరు గల గిక్సర్ బైక్‌ను తనిఖీ చేయగా సీటు కింద ప్లాస్టిక్ కవర్లలో దాచిన



430 గ్రాముల గంజాయి బయటపడింది.ఒడిశా రాష్ట్రంలోని సీలేరు సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చి, కొంత వినియోగించడంతో పాటు మిగిలినదాన్ని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయిని హైదరాబాద్‌కు తరలించి విక్రయించేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు.నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సేవించడం, అక్రమంగా కలిగి ఉండటం, రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చేవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సూచించారు.

# ఆపదలో అండగా ఫ్రెండ్స్ గ్రూప్



### బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

వాస్తవం : జగదేవ్‌పూర్

మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన మావురపు సత్తయ్య వారం రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు.అదే విధంగా పలుగు గడ్డ గ్రామానికి చెందిన చెక్కల గంగమ్మ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం విషయం తెలుసుకున్న పలుగు గడ్డ,మాందాపూర్ గ్రామ ఫ్రెండ్స్ గ్రూప్ యువత అధ్యక్షతన నర్ర నర్సింలు,లింగాల గణేష్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులందరూ కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం ఒక్కొక్క కుటుంబానికి క్వింటాల్ ( 100 కేజీలు ) సన్న బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఫ్రెండ్స్ గ్రూప్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే ఆనందం సంతృప్తి ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు నర్ర విజయ్, నర్ర కృష్ణ, పిట్టల అంజయ్య,నర్ర నరేష్,లింగాల రమేష్, లింగాల సంపత్,నర్ర నవీన్,లింగాల నరేష్,నర్రశశిధర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ బీజేపీ

### యూరియా యాప్ పేరుతో అన్నదాతకు అవస్థలు
### మూడు ఫేసుల విద్యుత్ సరఫరాలోనూ వైఫల్యం
### బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచారం కనకయ్య

వాస్తవం : జగదేవ్‌పూర్

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమై అన్నదాతను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచారం కనకయ్య ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, బుక్ చేసుకున్న అనంతరం ఎరువుల కోసం వెళ్లినా స్టాక్ లేదంటూ తిప్పి పంపుతున్నారని విమర్శించారు. యాప్ పేరుతో రైతులకు తిప్పలు రైతు పొలంలో ఉండి వ్యవసాయం చేసుకోవాల్సిన సమయంలో యాప్‌ల చుట్టూ తిరిగే పరిస్థితి తీసుకురావడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉండటం, ప్రతి రైతు వద్ద స్మార్ట్‌ఫోన్ అందుబాటులో లేకపోవడం, సర్వర్ సమస్యలు తలెత్తడం వంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ యాప్‌లోనే బుకింగ్ చేసుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యూరియా అవసరమైన సమయంలో రైతుకు ఎరువు అందుబాటులో ఉంచకుండా డిజిటల్ ప్రక్రియల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం రైతు వ్యతిరేక విధానమేనని అన్నారు. "రైతు చేతిలో ఎరువుల బస్తా ఉండాలి.. యాప్‌లో బుకింగ్ స్లాట్ కాదు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.మూడు ఫేసుల




కరెంట్ ఏది?వ్యవసాయానికి నాణ్యమైన మూడు ఫేసుల విద్యుత్‌ను అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని కనకయ్య ఆరోపించారు. పంటలకు నీరు అందించేందుకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరెంట్ ఎప్పు దువస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు.వ్యవసాయ విద్యుత్ కోసం రైతులు రాత్రి వేళ పొలాలకు వెళ్లాల్సి వస్తే ప్రమాదాల ముప్పు ఉందని, రైతుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పగటిపూట నాణ్యమైన మూడు ఫేసుల విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని డిమాండ్ చేశారు.రైతులకు అవసరమైన యూరియా, విద్యుత్ వంటి మౌలిక వసతులను సక్రమంగా అందించి అన్నదాతల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని దాచారం కనకయ్య ప్రభుత్వాలను కోరారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఎన్నిక




### జిల్లా ప్రధాన కార్యదర్శిగా
### సుంచు నరేష్ నియామకం

వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన సుంచు నరేష్ ను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వీటి అంజనేయులు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగత డ వెంకటేష్ సూచన మేరకు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వీటి అంజనేయులు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంచు నరేష్‌ను ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. నా నియామకానికి సహకరించిన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులకు రాష్ట్ర అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా మీద నమ్మకం ఉంచి ఈ పదవిని నాకు అప్పజెప్పినందుకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ కోసం జిల్లాలో నా వంతు బాధ్యతగా పనిచేస్తానని తెలియజేస్తూ ప్రజలకు అవసర నిమిత్తమున సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు కావలసిన సమాచారాన్ని వారికి అందజేస్తూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశంలో ఆది శ్రీనివాస్

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం దేవుని తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్ర



యులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,చందుర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పోలీసుల అదుపులో ఇద్దరు గంజాయి స్మగ్లర్లు

## 11.365 కిలోల గంజాయి స్వాధీనం

వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, విక్రయానికి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మొత్తం 11.365 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 29.08.2026న కుత్బుల్లాపూర్‌లోని పాత ప్రభుత్వ కళాశాల, హెచ్ఎంటీ ఫారెస్ట్ ప్రాంతంలో గంజాయి అక్రమంగా తరలించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. దీంతో జీడిమెట్ల పోలీసులు దాడి నిర్వహించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో ఏ 1 మరేడుబాడి రాజు (33), ఏ 2 సిరపు హేమ (41) ఉన్నారు. నిందితుల వద్ద తనిఖీలు నిర్వహించగా ఐదు ప్యాకెట్లలో ఉన్న 11.365 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, గంజాయి తరలించేందుకు ఉపయోగించిన బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల దర్యాప్తులో ఏ 1 రాజు.. విశాఖపట్నం జిల్లా మాడుగుల సమీపంలోని ఏ 3 బుంపర రమణ వద్ద గంజాయిని తీసుకుని హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు,



అనంతరం దానిని ఏ 2 హేమకు విక్రయించేందుకు అప్పగించాల్సి ఉన్నట్లు వెల్లడైంది.ఈ ఘటనపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 814/2026, ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ 20(బి)(ఐఐ)(బి) కింద కేసు నమోదు చేశారు. ఏ 1, ఏ 2లను అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు.పరారీలో ఉన్న ఏ 3 బుంపర రమణను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# బాధితులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలి



## సీపీఐ నాయకులు గుంటి వేణు

వాస్తవం : తంగళ్లపల్లి


తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 377లో భూములు కోల్పోయిన సుమారు 200 కుటుంబాలకు న్యాయం చేయాలని సీపీఐ నాయకుడు గుంటి వేణు డిమాండ్ చేశారు. బాధితులకు ఎకరానికి రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజా శేఖర్ రెడ్డి హయాంలో సుమారు 350 ఎకరాలను పేదలకు జీవనోపాధి కోసం కేటాయించారని, లబ్ధిదారుల్లో అధిక శాతం దళిత కుటుంబాలేనని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం ఆయా భూములను టీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకుంటూ, బాధితులకు పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు.సర్వే నంబర్ 377లోని కొన్ని భూములను బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కొనుగోలు చేసినట్లు చెబుతూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూములపై సమగ్ర విచారణ జరిపి ఆక్రమణలను తొలగించాలని, ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన భూములకు పరిహారం చెల్లించాలని, సాధ్యమైన చోట భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను భూములు కోల్పోయిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి లేని దళితులకు భూమిని కేటాయించి, ఆన్లైన్లో నమోదు చేయాలని,పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో సోమ నాగరాజు, ఎలగందుల రాజు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## పిఎసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్

వాస్తవం : బెజ్జంకి

పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఒగ్గు దామోదర్ స్పష్టం చేశారు. ఆదివారం బెజ్జంకి మండల కేంద్రంలోని జెల్ల స్వామి నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి ఒగ్గు దామోదర్ హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంనే సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్,జెల్ల ప్రభాకర్, రా



వుల నర్సయ్య,బోనాగం రమేష్,బండి వేణు, ఎలిగే సతీష్,బోనాల మల్లేశం,రామచంద్రం, గుబురే చంద్రం,సంగ రమేష్, గుండని ఎల్లయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తున్న రామగుండం పోస్టర్ విడుదల

## కాంగ్రెస్ పాలనపై బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ ఆగ్రహం

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

ప్రశ్నిస్తున్న రామగుండం" పేరుతో రూపొందించిన పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంటక పాలనను కొనసాగిస్తోందని ఆరోపించారు.రామగుండం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి పనుల పరిస్థితి తదితర అంశాలపై ప్రజల తరపున




"ప్రశ్నిస్తున్న రామగుండం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారు తెలిపారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రామగుండం నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, అవసరమైన ప్రజా ఉద్యమాలను చేపడతామని తెలిపారు. "ప్రశ్నించే హక్కు ప్రజలది -- ప్రజల తరపున ప్రశ్నించడం మా బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య--అరుణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుల్వలక్ష్మి నర్సయ్య, మహావాది రామన్న, మామిడి రాజేశ్, మాతంగి రేణుక, దాసరి శ్రీనివాస్, పెద్దపల్లి పవన్, శ్రీరాముల సత్యం, బాణాల రంజిత్, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చా విశ్వాస్, మహిళా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి, మండల అధ్యక్షులు ఐతేపవన్, మిట్టపల్లిసతీష్ , నాయకులు కొమ్మ స్వామి యాదవ్, సృజన శ్రీ రజిత, అడ్డూరి రాజేష్, అరిగేల శ్రావణ్ యాదవ్, శివరామకృష్ణ ,చుక్కల రాములు, బూడిద రమేష్, పంగ రవి, మల్లేష్, కంపెల్లి రఘు,సంతోష్, జూపిడి అమరేశ్వరరావు, రాజేష్ శర్మ,మహేందర్, బైరెం కుమార్, ఈదునూరి మల్లేష్,మహిళా నాయకులు, వసంతలక్ష్మి, ధనలక్ష్మి, శ్రీదేవి, అంకుర్ భరత్ అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



వాస్తవం : వేములవాడ
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణమాసం సందర్భంగా సుధూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్నానలార్చించి ముగ్గురు సమర్పించారు. స్వామి పీత్రిపాత్రమైన కోడెల మొక్కులు సమర్పించారు.భక్తుల సంఖ్యకనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు



వాస్తవం : చందుర్తి
చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని ప్రమాదాలకు అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా చందుర్తి పోలీసులు ఆదివారం రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్ లను అతికించారు.అలాగే, రహదారి పక్కన పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి వాహనదారులకు మెరుగైన దృశ్యమానత కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జిల్లెల్ల రమేష్, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, తిరుపతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం లవకుమార్



వాస్తవం : జూబ్లీహిల్స్
తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు వి. నవీన్ యాదవ్ ఆదేశాల మేరకు యూసఫ్ గూడ డివిజన్ శాలివాహననగర్‌లో ఆదివారం పర్యటించారు డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం లవకుమార్. కాలనీ మొత్తం తిరిగి కాలనీ వాసులను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీసం లవ కుమార్ కాలనీ వాసులతో మాట్లాడుతూ సమస్యలనిటినీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు జిహెచ్ఎంసి సిబ్బంది , డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులను పట్టించుకోని అధికారులు

జైపాల్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్
ప్రాణాలను ప్రాణంగా పెట్టి విధులను నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మికులు ప్రమాదాలకు గురైనా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికుడు శివరాంపల్లి నివాసి ఎస్. రామచంద్రయ్య (55) ను ఆయన ఆదివారం పరామర్శించారు. గగన్ పహాడ్ ప్రాంతంలో ఈనెల 28వ తేదీన ఉదయం రామచంద్రయ్య విధులు నిర్వహిస్తున్న సమయంలో బైక్ యాక్సిడెంట్ కి గురయ్యాడు. కాలి మోకాళ్ళకు, నడుముకు బలమైన గాయాలు అయ్యాయి. కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని జైపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్ సూపర్వైజర్లు కార్మికులపై ఒత్తిడి చేసి పనులు చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

# అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంది మేడారం కోర్టు జడ్జికి ఘనంగా వీడ్కోలు



వాస్తవం : ధర్మారం
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం శనివారం రోజున సాయంత్రం నంది మేడారం జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరితసీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది జగిత్యాల జిల్లాకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీగా బదిలీపై వెళ్తున్న జడ్జి నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో ఆత్మీయ వీడుకోలు సమావేశం నిర్వహించి వారిని నంది మేడారం అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొట్ల లక్ష్మీ నర్సయ్య, సంయుక్త కార్యదర్శి ఆకారి రాజేశం, కోశాధికారి నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమారపు సంపత్, సీనియర్ ఈసీ మెంబర్స్ బిసవేని మల్లేశ్వరి, పురాణం సందీప్ కుమార్, ఇంచార్జి ఎ. జి.పి. ఉప్పు రాజు, సీనియర్ న్యాయవాదులు నారా అశోక్ రెడ్డి , ఎంపల్లి ప్రకాష్, ధర్మపురి కోర్టు ప్రధాన కార్యదర్శి రాముడు రాజేష్, ఆల్క వినోద్ , గూడ జితేందర్ రెడ్డి, జాజాల రమేష్, న్యాయవాదులు రావుల రజిత, బల్ల సరిత ఎలిగేటి కళ్యాణి కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ధర్మారంలో ఎఫ్ జి ఎఫ్ క్రీడా పోటీలకు ఎంపిక

ఎంఈఓ పోతూ ప్రభాకర్



వాస్తవం : ధర్మారం
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల స్థాయి ఎఫ్ జి ఎఫ్ ఎస్ జి క్రీడా ఎంపిక పోటీలుధర్మారం మండలం: మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపిక పోటీలను సెప్టెంబర్ 1న బాలురకు, సెప్టెంబర్ 3న బాలికలకునిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ పి. ప్రభాకర్ తెలిపారు.బాలుర పోటీలు నంది మేడారం గ్రామంలోని బాలుర గురుకుల పాఠశాలలో, బాలికల పోటీలు బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో ధర్మారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.పోటీల వివరాలు అండర్-14 మరియు అండర్-17 బాలబాలికల కబడ్డీ కోఖో-వాలీబాలఅథ్లెటిక్స్ 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు షాట్‌పుట్- లాంగ్ జంప్ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డివిజన్ స్థాయి పోటీలకు ధర్మారం మండలం తరఫున ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.వయోపరిమితి- అండర్-14: 01-01-2013 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులు.అండర్-17: 01-01-2010 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులు.క్రీడాకారులు పోటీలకు హాజరయ్యే సమయంలో స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు మరియు ఎలిజిబిలిటీ ఫారమ్స్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం పి.డి. సౌజన్య, నంది మేడారం -- 9010635885 ను సంప్రదించగలరు.



# సాగు భూమిపై వివాదం



## పంట నాశనం చేస్తున్నారని రైతు ఆరోపణలు

వాస్తవం : జయశంకర్ భూపాలపల్లి

వారసత్వంగా వచ్చిన సాగు భూమిపై కొందరు అక్రమంగా హక్కులు పొందడంతో పాటు, తాము సాగు చేస్తున్న పంటను నాశనం చేస్తున్నారని వైశాలపల్లి గ్రామానికి చెందిన రైతు మూద్కే సమ్మయ్య ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జంగేడు శివారులోని పలు సర్వే నంబర్లలో మొత్తం 4.27 ఎకరాల భూమిని తల్లిదండ్రుల వారసుడిగా సాగు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత నెలలో పంటపై గడ్డి మందు పిచికారీ చేశారని, తాజాగా పంచాయతీ జరగడానికి ముందు రాత్రి ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. గ్రామస్తులు గమనించడంతో ట్రాక్టర్ అక్కడి నుంచి వెళ్లిపోయిందన్నారు. తమకు సంబంధించిన మరికొంత భూమి కూడా ఇతరుల పేర్లపై పట్టా అయిందని ఆరోపిస్తూ, సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని సమ్మయ్య కోరారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

## అఖిలపక్ష నాయకుల ఆగ్రహం

వాస్తవం : బెజ్జంకి

ఇతనాల్ ఫ్యాక్టరీ వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నదని బెజ్జంకి అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బెజ్జంకి మండలం దాచారం శివారులోని సాగునీటి కాలువ పరిశీలించిన అఖిలపక్ష నాయకులు, బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ శివారులో నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యర్థాలను సాగునీటి కాలువలోకి విడుదల చేశారు గుగ్గిళ్ళ నుండి బెజ్జంకి ఎక్స్ రోడ్ గాగిల్లాపూర్ దాచారం మీదుగా తోటపల్లి చెరువులోకి వెళ్తుంది ఈ సాగునీటి కాలువలోకి వ్యర్థాలను విడుదల చేయడంతో చేపలు, పశువులు మృతి చెందుతున్నాయి. ఈ సాగునీటి కాల్వల్లో వ్యర్థాలు ప్రవహించడంతో చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు నాశనమైతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ వెంట ఉన్న బోరు బావులు భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయన్నారు , గత నెలలో ఇదే సాగునీటి కాలువలోకి వ్యర్థాలు విడుదల చేస్తే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించి బెజ్జంకి బందు విజయవంతంగా వందలాది మంది ప్రజలతో నిరసన చేసినప్పటికీ తాత్కాలికంగా నిలిపివేసి ఇప్పుడు మళ్ళీ దౌర్జన్యంగా సాగునీటి కాలువలోకి ఈ వ్యర్థాలను విడుదల చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత విచ్చలవిడిగా ఈ ఫ్యాక్టరీలు ఫ్యాక్టరీ యాజమాన్యం వ్యవహరించినప్పటికీ జిల్లా అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు.ప్రజల ప్రాణాలు పోయిన జిల్లా అధికారులు స్పందించరా అని ప్రశ్నించారు. వెంటనే ఇరిగేషన్ డిపార్ట్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫిషరీస్ డిపార్ట్మెంట్, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా వెంటనే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని అఖిలపక్ష పార్టీల తరఫున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కరివేద మహిపాల్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, డి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి లింగాల సురేష్, బిజెపి మండల అధ్యక్షుడు కోలిపాక రాజు, బిఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి శేఖర్ బాబు, సిపిఎం నాయకులు సంఘ ఎల్లయ్య , సిపిఐ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# జీవో నం.3 స్థానంలో కొత్త చట్టం చేయాలి

## గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్

వాస్తవం : చర్ల

చర్ల మండలం పెద్దమిడిసిలేరు గ్రామంలో ఆదివారం గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు బీరబోయిన శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంది లీలా ప్రసాద్ మాట్లాడారు.సెప్టెంబర్ 1, 2 తేదీలలో నిర్వహించనున్న 48 గంటల రిలే నిరాహార దీక్షలకు ఆదివాసీ యువతీ యువకులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవో తీసుకువచ్చి రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేయాలని, అదేవిధంగా ఐటీడీఏ పరిధిలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను తక్షణమే భర్తీ చేసి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కింద దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ప్రభుత్వ భూములకు ఎల్‌టీఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు లక్షల్లో నష్టపరిహారం అందిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.అనంతరం సంఘ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్ప అంజి బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాయం శ్రీనివాస్, బీరబోయిన జగపతి, బెండ బోయిన కౌశిక్, కురుసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలు



వాస్తవం : వేములవాడ

వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం పలువురు భక్తులు తమ వంతుగా నగదు విరాళాలను అందజేశారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన గుండ శ్రీనివాస్ రూ. 25,116 విరాళాన్ని అందజేశారు. అదేవిధంగా కొండగట్టుకు చెందిన నడిగొట్టు శకుంతల--లక్ష్మణ్ గార్లు రూ. 10,116 ఆలయ అభివృద్ధి కోసం సమర్పించారు.ఈ మొత్తాన్ని ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో పెరిక శ్రీనివాస్‌కి భక్తులు ఆదివారం స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దిలీప్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ విస్తరణకు సహకరించిన దాతలకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రేపు ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాక

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నా యక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణి కుంట్ల ప్ర వీణ్ మంగళవారం ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుం టారు.ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు మంగళవారం ఉదయం 11.00 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా తప్పెట్ల కరుణాకర్

వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండలం ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా తప్పెట్ల కరుణాకర్ ను జగదేవపూర్ మండలం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మండల కేంద్రం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ జిల్లా కో ఇంచార్జిలు మల్లిగారి యాదగిరి, ముక్కపల్లి రాజు జగదేవపూర్ మండల ఇంచార్జి ముద్రాతి కృష్ణ మాదిగ జగదేవపూర్ మండల మాజీ అధ్యక్షులు తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు ఈ కార్యక్రమానికి హాజరైనారు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో గ్రామాల్లో నూతన కమిటీలను ఎన్నుకొని జాతీయ స్థాయి సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా తప్పెట్ల కరుణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధికార ప్రతినిధిగా మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా కుడారపు బాబు ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిలను ఎన్నుకోవడం జరిగింది ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నన్ను మండల అధ్యక్షులు గా ఎన్నుకున్న జిల్లా నాయకులకు, మండల నాయకులకు తప్పెట్ల కరుణాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని కరుణాకర్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందు కు సాగుతానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనను అధ్యక్షు డిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ రిపోర్టర్ కుదరపు భాస్కర్, సురేందర్, ప్రకాష్, సాయిలు, మల్లేశం వివిధ గ్రామాల అధ్యక్షులు పాలొగొన్నారు.

